# ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి

- మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది
- గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు
- త్రి టౌన్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగార్, షీటీమ్ బృందం

సిద్దిపేట ప్రతినిధి, ఫిబ్రవరి 17 **(ఆంధ్రప్రభ) :** సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి, అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి అని త్రి టౌన్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగార్, షీటీమ్ బృందం సభ్యులు అన్నారు. శంబావి మోడల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి. గురుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు, పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివ రాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమ నించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్ప కుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్‌ను బ్లాక్ చేయాలి. ఫైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు , బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. స్కూల్ హెడ్మాస్టర్ రమేష్, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళ కానిస్టేబుల్ ,తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## మహంకాళి ప్రథమ వార్షికోత్సవ
# ఆహ్వాన పత్రిక అందజేత



ఎమ్మెల్యే హరీష్ రావుకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న దృశ్యం

నంగునూర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రప్రభ) : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22 శనివారం రోజున నిర్వహిస్తున్న శ్రీ మహంకాళి సహిత మాతమ్మ ప్రథమ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను రెడ్డి సంఘ సభ్యులు హైదరాబాదులోని కోకాపేట్‌లో మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేసి వార్షికోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలా లతా కృష్ణ, మాజీ సర్పంచ్ మల్యాల నరసింహులు, రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు చల్లారం రజినీకార్ రెడ్డి, రెడ్డి సంఘ సభ్యులు చల్లారం దామోదర్ రెడ్డి వళ్లద్రి నారాయణరెడ్డి, చల్లారం గాల్‌రెడ్డి చల్లారం శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.



సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలో మార్చి 2వ తేదీ నుండి 4 వ తేది వరకు జరిగే పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుకి పెద్దలింగారెడ్డిపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను తన్నీరు హరీష్ రావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, కార్యక్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

**- సిద్దిపేట రూరల్, ఆంధ్రప్రభ**


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **27 ఫిబ్రవరి, 2025**న **మ॥03.00**గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942513404 | సందిగారి కె.స్వామి | తండ్రి సందిగారి | ఇంటి నెం.2-8, శేరిపల్లె, శంకర్‌పేట, ఆర్. మండలం, మెదక్, ఆంధ్రప్రదేశ్ -502248 | 18/10/2024 | 171276.02 |

**వేలం తేది : 27 ఫిబ్రవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

**సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**


# ఘనంగా సీతారామచంద్ర స్వామి కల్యాణం



స్వామివారి కల్యాణంలో పాల్గొన్న చైర్మన్ కోల రమేష్ గౌడ్

నంగునూరు, ఫిబ్రవరి 17 **(ఆంధ్రప్రభ) :** నంగునూరులో తోకల కొండపై శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో చివరి రోజు సోమవారం స్వామి వారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాన్నం గ్రామ పురోహితులు అదిరాల సాయినాథ్ శర్మ నేతృత్వంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందజేయగా ఘనంగా కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కళ్యాణానికి సహకరించిన దాతలకు సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ ఛైర్మన్ కోల మహేందర్ గౌడ్, నాయకులు మెతుకు హన్మంతురెడ్డి, సతీష్ గౌడ్, ఉల్లి చిన్న మల్లయ్య, మంత్రి రాంరెడ్డి, గాడిపల్లి మల్లారెడ్డి, గోనెపల్లి శివ, బాల పోచయ్య, శ్రీధర్‌గౌడ్, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.


## Format C-2

((For political party to publish in website, newspapers, TV)

**Declaration about criminal antecedents of candidates set up by the party**

(As per the judgment dated 25th September, 2018, of Han 'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India &Anr.)

Name of political party : **BHARATIYA JANATHA PARTY.**
Name of Election : **Telangana State Legislative Council**
Name of the State : **TELANGANA**
Name of Constituency: : **MEDAK-NIZAMABAD-ADILABAD-KARIMNAGAR TEACHERS CONSTITUENCY**
Name of the Candidate : **Malka Komaraiah**

I, Malka Komaraiah, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| S.No. | 4. (A)Pending Criminal Cases | |
|---|---|---|
| | Name of Court case No. & Status of the Case (s) | Sections of the Acts concerned & brief description of offence (s) |
| 1 | C.C. No. 49772 of 2010 Pending, I Additional Chief Metropolitan Magistrate Bangaluru | Under Section 420, 447, 465, 468, 471 R/w 120 (B) of IPC. Allegation of cheating, trespassing, forgery. |
| 2 | C.C. No. 17643 of 2017 Pending. XXVI Additional Chief Metropolitan Magistrate Bangaluru | Section 138 of NI Act. Cheque Bouncing by the Company. |
| | 5. (B)Details about cases of conviction for criminal offense | |
| | Description of Offence (s) & Punishment imposed | Maximum Punishment Imposed |
| | NIL | NIL |